

సిద్దిపేట అర్బన్ : మిట్టపల్లి గ్రామంలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నారాయణరావుపేట : గుర్రాలగొందిలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు



సిద్దిపేటరూరల్ : రాఘవాపూర్‌లో మొక్క నాటుతున్న ఎంపీపీ శ్రీదేవీ రాంచందర్‌రావు, ప్రజాప్రతినిధులు

# హరితోత్సాహం

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరిత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తొమ్మిదేండ్లలో లక్షల సంఖ్యలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుంటున్నామని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా పచ్చని తోరణాలతో చెట్లు దర్శనమివ్వడం తెలంగాణ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, జూన్ 19



నంగునూరు : బద్దిపడగలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



చిన్నకోడూరులో హరితోత్సవంలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి



సిద్దిపేటరూరల్ : చిన్నగుండవెల్లిలో మొక్క నాటుతున్న ప్రజాప్రతినిధులు



సిద్దిపేట: రంగనాయకసాగర్ తేజోవనంలో మొక్కలు నాటి నీరు పడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజులా రాజనర్సు



సిద్దిపేట టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మొక్కలను నాటుతున్న సీఐ రవికుమార్



సిద్దిపేట మెడికల్ కాలేజీలో మొక్క నాటుతున్న కళాశాల డైరెక్టర్ విమలాథామస్, సిబ్బంది

## ఉద్యోగోన్నతి పొందిన అధికారులకు సీపీ అభినందన



సీఐలుగా ఉద్యోగోన్నతి పొందిన అధికారులతో సీపీ శ్వేత

సిద్దిపేట అర్బన్, జూన్ 19 : సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవలే ఐదుగురు ఎస్సైలు సీఐలుగా ఉద్యోగోన్నతి పొందిన విషయం తెలిసిందే. సోమవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత అభినందించారు. ఉద్యోగోన్నతి పొందిన వారిలో ములుగు ఎస్సై రంగ కృష్ణ, గౌరారం ఎస్సై సంపత్ కుమార్, మిరుదొడ్డి ఎస్సై పల్లె శ్రీధర్‌గౌడ్, దుబ్బాక ఎస్సై బి. మహేందర్, బెజ్జంకి ఎస్సై ప్రవీణ్ రాజ్ ఉన్నారు. ఈ మేరకు వారు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగోన్నతి పొందిన అధికారులను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతులు జీవనశైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయని నూతన బాధ్యతలను పెంచుతాయన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## యూనిఫామ్, నోటు పుస్తకాలు పంపిణీ

నంగునూరు, జూన్ 19 : ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలను మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి సోమవారం ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనీష్ కుమార్, ఉపాధ్యాయులు తిరుపతి, రాజమౌళి, రాజిరెడ్డి, సీఆర్‌పీలు పెంటయ్య, మోహన్‌బాబు, రేణుక పాల్గొన్నారు.



యూనిఫామ్, నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈవో దేశిరెడ్డి

## దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి : ఎంపీపీ

నంగునూరు, జూన్ 19 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ జాప అరుణాదేవి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ మేరకు ఆయా శాఖల అధికారులు వారి శాఖలో జరిగిన ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు రేణుక, రైతుబంధు సమితి మండల కో–ఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, మహిపాల్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మండల సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జాప అరుణాదేవి

## ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



అదనపు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న కాపు సంఘం నాయకులు

సిద్దిపేట టౌన్, జూన్ 19 : మున్నూరు కాపులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది నిధులను కేటాయించాలని కాపు సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం ఎల్లం కోరారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పిలుపు మేరకు సిద్దిపేట కాపు సంఘ నేతలు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు ఎల్లం, కిష్టయ్య,లక్ష్మణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు 40 లక్షలకు పైగా ఉన్నారని కాపులందరూ పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారే అధికమన్నారు. మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రమేశ్, బాలయ్య, రాజయ్య, నారాయణ తదితరులు ఉన్నారు.